# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## ధరణితో రైతు భూమికి భరోసా

- పెద్ద శ్రీను, రైతు, ఎల్లాయగూడెం



చెన్నారావుపేట: ధరణి పోర్టల్ ఉంటేనే రైతు భూమికి భరోసా ఉంటుంది. గతంలో భూములు రిజిస్ట్రేషన్ కోసం కాగితాలు రెవెన్యూ అధికారులకు ఇచ్చి వారు రికార్డుల్లోకి ఎక్కించే వరకు ఆఫీస్ చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ తిప్పలు ఏమీ లేవు. ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. వెంటనే రైతుల భూమి రికార్డుల్లోకి ఎక్కుతుంది. ధరణి లేకపోతే భూములు మన పేరు మీద ఉంటాయో లేదా రాత్రికి రాత్రి మరొకరి పేరుమీదకు మారుతుందో అనే భయం ఉండేది. పహాణిల వ్యవస్థ ఉన్నప్పుడు ఎంతోమంది భూములు ఇంకొకరి పేరుమీదకు మార్పిడి అయ్యాయి. భూముల రికార్డు అవినీతిమయంగా ఉండేది. ధరణితో రైతుల భూములకు గ్యారెంటీ ఉంది. ధరణి లేకపోతే రిజిస్ట్రార్ ఆఫీస్‌లు, పట్వారీల చుట్టూ తిరుగాల్సి ఉండేది. కేసీఆర్ తీసుకువచ్చిన ధరణి చాలా బాగుంది. అది వద్దంటున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెబితేనే ఇంకోసారి ధరణి గురించి మాట్లాడకుండా ఉంటరు.

## పట్వారీలతో ఇబ్బందులు పడ్డం

- బండారి కోటి, రైతు, ఉప్పల్



కమలాపూర్: కాంగ్రెస్ పాలనలో పట్వారీల వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులు పడ్డం. రికార్డులు వారి చేతిలో ఉండటంతో ఒకరి పేర ఉన్న భూములను లంచాలు తీసుకొని మరొకరి పేరు పట్టాకు రాసేది. దళారులు చెప్పిందే పట్వారీలు చేసేది. పట్వారీలు పెట్టే ఇబ్బందులతో భూముల కోసం గొడవలు పడేది. తెలంగాణ ప్రభుత్వం రావడంతో ముఖ్య మంత్రి కేసీఆర్ ధరణి తీసుకురావడంతో ఒకరి పేర ఉన్న భూములను మరొకరి పేర మార్పుచేయ కుండా చేయడంతో భూములకు భద్రత పెరిగింది. మన భూములను సెల్‌ఫోన్‌లో చూసుకునేలా చేసి పట్వారీల దోపిడీ అరికట్టడంతో భూముల గొడవలు తగ్గాయి. మళ్లీ కాంగ్రెస్ వస్తే ధరణీ తీసేస్తామని చెప్పడం కౌలుదారు, అనుభవదారు పేరుతో రికార్డులు తీసుకువస్తమని చెప్పడం దళారి వ్యవస్థకు ఆజ్యం పోసినట్లే అవుతుంది.

## ధరణి తీసేస్తే బతుకులు ఆగమే..

- భూక్యా సోమ్లనాయక్, బిల్యానాయక్‌తండా



నల్లబెల్లి: కాంగ్రెసోళ్ల ధరణి తీసేత్తామంటే బతుకులు ఆగమే. ధరణితోనే భూములకు భద్రత వచ్చింది. భూముల లొల్లులు ఆగినై. పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుడు బందైంది. మీ సేవల స్లాట్ బుక్ చేత్తే చాలు పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ అయితానై. కాంగ్రెస్ ప్రభుత్వంలో అరిగోస పడ్డం. తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పట్టాలు చెయ్యకపోయేది. మళ్లా ఒకరి భూములు ఒకరిపైన రాసెటోళ్లు. రైతు కాస్తులో ఉన్నా పట్టాలో ఇంకొకరి పేరుండేది. గిప్పుడు కేసీఆర్ సార్ తెచ్చిన ధరణితో మా భూములకు భద్రత ఉంది. కరెంటు మంచిగ వస్తాంది. అదనుకు పంట పెట్టుబడి సాయం ఇవ్వడం వల్ల ప్రైవేట్ అప్పులు తెత్తలేం. నాకు ఉన్న ఐదెకరాల భూమికి ఏడాదికి రూ.50వేల రైతుబంధు పైసలు వస్తున్నాయి. వికలాంగుల పింఛన్ నెలకు రూ.4,016 ఇత్తాండు. మా కుటుంబమంతా నాలుగు మెతుకులు తింటున్నాం. కాంగ్రెసోళ్ల మాటలు విని మా బతుకులు ఆగం చేసుకోం.

## కరెంటు కష్టాలు మళ్లీ వస్తయ్

- ఎండీ సర్వర్, రైతు, బోడగుట్ట



కాజీపేట : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతులకు కరెంట్ కష్టాలు మళ్లీ రావడం ఖాయం. కేసీఆర్ సర్కార్ 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తుంటే కాంగ్రెస్ పార్టీ రైతులకు 3 గంటల కరెంట్ ఇస్తానడం సిగ్గుచేటు. సమైక్య పాలనలో పాలకుల వివక్షతో తెలంగాణ ప్రాంతం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుదో, ఎప్పుడు పోతుందో తెలువక పోయేది. అధిక వోల్టేజ్ వచ్చి మోటర్లు కాలిపోయేది. రాత్రిళ్లు భార్య, పిల్లలను వదలి బావుల కాడ పండుకునేటోళ్లం. చీకట్లో విష పురుగులు కుట్టి, బావుల్లో పడి చాలా మంది చనిపోయింద్రు. కేసీఆర్ పాలనలో అలాంటి ఇబ్బందులు లేవు. 24 గంటల కరెంట్ ఇవ్వడంతో పగలు వ్యవసాయానికి నీళ్లు కట్టి, రాత్రి సంతోషంగా పడుకుంటున్నాం. కాంగ్రెస్ నాయకుల మాటలు వింటే రైతుల పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. కరెంట్ కష్టాలు తీర్చిన బీఆర్‌ఎస్, సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటాం.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే.. రైతుకు చేటే..

- దుంపేటి నాగరాజు, రైతు, సీతారాంపురం



పరకాల : కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుకు చేటే జరుగుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంటలకు నీరు పెట్టేందుకు రైతులు కరెంటు కోసం పగలనక, రాత్రనక ఎదురుచూసేది. కాని తెలంగాణ రాష్ట్రం వచ్చినంక 24గంటల కరెంటు ఇస్తుండడంతో రైతులకు ఎప్పుడు వీలుంటే అప్పుడు పొలాల వద్దకు వెళ్లి నీళ్లు పెడుతున్నారు. మళ్లా కాంగ్రెస్ 3 గంటల కరెంటు చాలు అని, 10హెచ్‌పీ మెటర్లు పెట్టుకోవాలని అంటాంద్రు.. 3 గంటల కరెంటు ఇస్తే ఎప్పుడు ఇస్తరో తెలియదు. అంతేకాకుండా రైతులందరూ ఒకేసారి మోటర్లు వేస్తే మళ్లా మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలి ఖర్చుల పాలయ్యేది రైతులే.. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లా పాత రోజులు వస్తయ్.. రైతును, వ్యవసాయాన్ని ఆగం చేయాలని కాంగ్రెస్ చూస్తున్నది.

## మళ్లీ కేసీఆర్ వస్తేనే బాగుపడ్తం..

- గడ్డమీది కుమారస్వామి, రైతు, కొమ్మాల



గీసుగొండ : కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు వస్తయి. మళ్లీ పాత రోజుల వలే రాత్రుళ్లు బావుల కాడికి పోవాల్సి వస్తది. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి కరెంటు లేక పంటలు ఎండిపోయినయి. ఒక పక్క మడి పారితే మరో పక్క ఎండిపోయేది. సగం పొలాన్ని ఎడ్లు మేసేవి. ఆ రోజులు గుర్తుకు వస్తే కండ్లళ్ల నీళ్లు తిరుగుతాది. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వచ్చినంక సక్కగా కరెంటు వస్తాంది. రెండు పంటలు పండిస్తున్నం. మాకు ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు పారించుకుంటానం. ఇంతకంటే ఏం కావాలే. మళ్లీ కేసీఆర్ వస్తేనే రైతులం బాగుపడ్తం. కాంగ్రెస్‌కు మాత్రం ఓట్లు వేయవద్దు. కాంగ్రెస్ వస్తే మన పొలాలు ఎండుతాయి.

## మునుపటి రోజులను ఏ రైతు కోరుకోడు..

- గుజ్జ రమేశ్‌రావు, రైతు, ఉప్పల్



కమలాపురం : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవు. కాంగ్రెస్ పాలనలో కరెంటు సరిగా రాక పంటలకు నీరందక ఎండిపోయేది. కరెంటు కోసం 24గంటలు బాయికాడనే కావలికాసేది. ఇచ్చే మూడు గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలి అప్పుల పాలయ్యేది. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చినంక నాణ్యమైన కరెంటు 24గంటలు ఇస్తుండడంతో పంటలు పండుతున్నయ్. బాయిల కాడ కావలి లేకుండా మోటరు పెట్టుకుని నీళ్లు పారిచ్చుకుంటున్నం. పెట్టుబడికి డబ్బులు ఇస్తుండడంతో అప్పు తేకుండా విత్తనాలు, ఎరువులు కొనుక్కుంటున్నం. ఇప్పుడిప్పుడే రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నరు. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే పంటలు పండక అప్పుల పాలు కావడం ఖాయం.


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**REAL ESTATE**




★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316686

**వ్యవసాయ భూమి అమ్మబడును**

★ రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మీపూర్, పరకాల-హుజురాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317.
NTW-00

**FLATS FOR SALE**



★ 2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832
NTW-321472

**LOST PASSPORT**

BANGALORE GOPI, S/o. NAIDU GANGULA BANGALORE, Passport Number: E863497, Date of Issue: 22-11-1988, Place of Issued: Hyderabad, My Passport Lost while Shifting my House from Kazipet to Siddarth Nagar.

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565